విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 08, అక్టోబరు 2025

మామూళ్ళు ఇచ్చుకో.. మట్టి పుచ్చుకో

విశాలాంధ్ర - నార్పల : మండలలో పట్టపగలు పలు టిప్పర్లు టాక్టర్ల ద్వారా ఎర్రమట్టిని తరలిస్తున్న అధికారులకు చలనం లేకుండా పోయింది. టిప్పర్లలో మట్టిని అధికంగా నింపుకోవడం వల్ల రహదారులపై మట్టి గడ్డలు కిందపడుతూ ప్రమాదకర పరిస్థితులు నెలకొన్నాయి. పట్టపగలే జెసిబితో మట్టిని తవ్వేసి టిప్పర్ల ద్వారా తరలిస్తున్న అధికారులు అటు వైపు కన్నెత్తి చూడటం లేదు. మాకెందుకని మైనింగ్, రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదు. అతివేగంతో మట్టి టిప్పర్లు తిరగడం, ప్రమాదాలు జరగడం, రద్దీగా ఉండే ప్రాంతాల్లో ఇవి ప్రయాణించడం వల్ల ప్రజల భద్రతకు ముప్పు వాటిల్లుతుందని ఫిర్యాదులు వస్తున్నాయి. అనుమతులు లేకుండానే వెంచర్లకు మట్టి తరలింపు జరుగుతుందని, ఇది చట్టవిరుద్ధమని ప్రజలు వాపోతున్నారు. నియంత్రణ లేని అతివేగం మట్టి రవాణా చేసే ట్రాక్టర్లు,టిప్పర్లు వేగానికి ఇతర వాహనదారులు ఆందోళనకు గురవుతున్నారు. మట్టి రవాణా చేసే పలు టిప్పర్లు,ట్రాక్టర్లకు కనీసం సరైన డాక్యుమెంట్స్ కూడా లేవనే ఆరోపణలు ఉన్నాయి. కొందరు గ్రామస్తులు డ్రైవర్ ను ఆపి జాగ్రత్తగా నడపమని సూచించినా, స్పందన చూపకపోవడంతో ప్రజల్లో ఆగ్రహం వ్యక్తమైంది. గ్రామ ప్రజలు అధికారులు తక్షణమే చర్యలు తీసుకొని రోడ్డుపై ప్రయాణించే వారికి ఎటువంటి ప్రమాదం కలగకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

రెవెన్యూ క్రీడలను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-బ్యూరో అనంతపురం: అనంతపురం జిల్లాలో నవంబర్ 7, 8, 9 తేదీల్లో నిర్వహించనున్న 7వ రాష్ట్రస్థాయి రెవెన్యూ క్రీడలు మరియు సాంస్కృతిక ఉత్సవములు - 2025ను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో 7వ రాష్ట్రస్థాయి రెవెన్యూ క్రీడలు మరియు సాంస్కృతిక ఉత్సవములు - 2025పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నవంబర్ 7, 8, 9 తేదీల్లో 7వ రాష్ట్రస్థాయి రెవెన్యూ క్రీడలు, సాంస్కృతిక ఉత్సవములు నగరంలోని ఆర్డీటీ స్టేడియంలో జరుగుతుండగా, క్రీడలు సజావుగా నిర్వహించేందుకు ఆయా శాఖల అధికారులు సహకారం అందించాలని, సమన్వయంతో పని చేయాలన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ అసోసియేషన్, అమరావతి అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రెవెన్యూ క్రీడల ప్రారంభోత్సవ కార్యక్రమానికి చీఫ్ సెక్రటరీ, సీసీఎల్ఏ, ఉన్నతాధికారులు వచ్చే అవకాశం ఉందని, అన్ని ఏర్పాట్లు జాగ్రత్తగా చేపట్టాలని కోరారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ.మలోల, ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి జి.రామకృష్ణారెడ్డి, ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రామిశెట్టి వెంకట రాజేష్, ఆర్డీవోలు కేశవ నాయుడు, వసంత బాబు, జిజిహెచ్ అడ్మినిస్ట్రేటర్ మల్లికార్జున రెడ్డి, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, మైన్స్ డిడి ఆదినారాయణ,తదితరులు పాల్గొన్నారు.

సోలార్ ప్రాజెక్టు కోసం భూసమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-అనంతపురం టౌన్: సోలార్ ప్రాజెక్టు ఏర్పాటు కోసం భూసమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో సోలార్ ప్రాజెక్టు కోసం భూసేకరణపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కంబదూరు మండలంలోని చెన్నంపల్లి గ్రామం వద్ద ఏర్పాటు చేస్తున్న సోలార్ ప్రాజెక్టు కోసం 5,862 ఎకరాల భూమిని గుర్తించగా, ఇందులో నెలకొన్న భూసమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అత్యధిక ప్రాధాన్యత తీసుకుని నెల రోజుల లోపల భూసమస్యల పరిష్కరించాలన్నారు. భూ సమస్యలలో చిన్నచిన్న వాటిని ముందుగా పరిష్కరించాలని సూచించారు. ఆర్డీఓ, సోలార్ ప్రాజెక్టు, నెడ్ క్యాప్, సర్వే శాఖల అధికారులతో టీంను ఏర్పాటు చేసుకొని రెండు రోజుల్లోగా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, కళ్యాణదుర్గం ఆర్డీఓ వసంతబాబు, కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరింటెండెంట్ రియాజుద్దీన్, సర్వే ఎడి రూప్లనాయక్, ఎపి ఎన్.జి.ఈ.ఎల్ డెవలప్మెంట్ అధికారి కిషోర్ రెడ్డి, ఎల్డిఎం నరేష్ రెడ్డి, ఎన్.టి.పి.సి అధికారులు శివకుమార్, వినోద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వాల్మీకి జయంతి

విశాలాంధ్ర-ఉరవకొండ: శ్రీ మహర్షి వాల్మీకి జయంతి కార్యక్రమాన్ని పురస్కరించుకుని మంగళవారం స్థానిక టిడిపి పార్టీ కార్యాలయంలో రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహర్షి వాల్మీకి యొక్క గొప్పతనాన్ని ఆయన కొనియాడారు ఈ కార్యక్రమంలో మంత్రి తో పాటు టిడిపి పార్టీ నాయకులు రేగాటి నాగరాజు, మోపిడి మాజీ సర్పంచ్ జంగిడి గోవిందు, ఆమిద్యాల రామాంజనేయులు, బొక్కసం రాజశేఖర్, బావిగడ్డ ఆనంద్, వీరితోపాటు టిడిపి పార్టీ నాయకులు కార్యకర్తలు, వాల్మీకి సోదరులు తదితరులు పాల్గొన్నారు.

మహనీయుడు వాల్మీకి మహర్షి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-శింగనమల: ప్రపంచంలో మానవాళికి సన్మార్గాన్ని సూచించిన గొప్ప మహనీయుడు వాల్మీకి మహర్షని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పేర్కొన్నారు. అనంతపురంలోని తన క్యాంపు కార్యాలయంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వాల్మీకి కులానికి చెందిన టిడిపి నాయకులు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొన్నారు.వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకులను ఎస్టీలుగా గుర్తించాలి

విశాలాంధ్ర - గుమ్మగట్ట / రాయదుర్గం: పట్టణంలోని మహర్షి వాల్మీకి జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు హాజరయ్యారు. మంగళవారం ఈ సందర్భంగా వాల్మీకికి పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంక్షేమ సమితి అధ్యక్షులు బండి కిష్టప్ప, ఉపాధ్యక్షులు మలకన్న, ఉపాధ్యాయులు గోనభావి శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి కావలి రవి, అజయ్ టైలర్ రఘునాథ్, బోయపాటి ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనుల్లో చేతివాటం

విశాలాంధ్ర-పామిడి: ఉపాధి హామీ పథకం నిధులను అడ్డగోలుగా దోచేస్తున్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లు చేతి వాటం ప్రదర్శించి జాబ్‌కార్డు ఉంటే చాలు ఉపాధి పనులకు రాకున్న వచ్చినట్లు ఎన్ఎంఎంఎస్ యాప్‌లో నకిలీ ఫొటోలను అప్‌లోడ్ చేసి వేతనాల రూపంలో రూ. లక్షల రూపాయలు కొల్లగొట్టేశారు. పామిడి మండలంలోని పామిడి గ్రామ పంచాయతీలో 10మంది ఉపాధి కూలీలు ఉంటే రోజు వారీగా 50 మందికిపైగా పనులకు హాజరైనట్లు ఎన్ఎంఎంఎస్ యాప్‌లో నమోదు చేశారంటే దోపిడీ ఏ స్థాయిలో జరిగిందో అర్థం చేసుకోవచ్చు. ఉపాధి పనులకు హాజరవడంపై పామిడి మండలాల్లో ఇదే తంతు కొనసాగినట్లుగా గుసగుసలాడుతున్నారు.

జీఎస్టీ సూపర్ సేవింగ్స్‌పై వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర-గుత్తి: కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన "సూపర్ జి.యస్.టి - సూపర్ సేవింగ్స్" అనే నూతన జి యస్ టి పై అవగాహన కార్యక్రమం మంగళవారం మహర్షి స్కూల్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ జబ్బర్ మియా అధ్యక్షతన మహర్షి దయానంద గురుకులం విద్యార్థిని విద్యార్థిని విద్యార్థులకు విద్యార్థులకు వ్యాసరచన పోటీ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, మహర్షి స్కూల్ యాజమాన్యము, బోధన సిబ్బంది, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉరవకొండలో ప్రజా దర్బార్ : మంత్రి

విశాలాంధ్ర-ఉరవకొండ: పట్టణంలోని మంగళవారం రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తమ కార్యాలయంలో "ప్రజా దర్బార్" కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలు, నాయకుల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన అర్జీలను పరిశీలించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

హెచ్ఐవి నియంత్రణపై అవగాహన

విశాలాంధ్ర - శెట్టూరు: మండల కేంద్రంలో కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులకు మంగళవారం జిల్లా హెచ్ఐవి, ఎయిడ్స్ నియంత్రణ మండలి రీడ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మీకు తెలుసా హెచ్ఐవి, ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. రీడ్ సంస్థ ప్రతినిధి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, హెచ్ఐవి,ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి అని అవగాహన కల్పించాలి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ లలితమ్మ, ఓ ఆర్ డబ్ల్యూ వరలక్ష్మీ, వసంత బాయి, పీర్ ఎడ్యుకేటర్ అనిత, రుక్మిణి, అనిలమ్మ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వరల్డ్ కప్ క్రికెట్ మ్యాచ్ స్కోరర్‌గా వినయ్

విశాలాంధ్ర- తాడిపత్రి: వరల్డ్ కప్ క్రికెట్ మ్యాచ్ స్కోరర్‌గా తాడిపత్రికి చెందిన బందెల వినయ్ ఎన్నికయ్యారని ఆర్డిటి కోచ్ భార్గవ్ పేర్కొన్నారు. మంగళవారం ఈ సందర్భంగా భార్గవ్ మాట్లాడుతూ తాడిపత్రి నుంచి మొట్ట మొదటిసారిగా వరల్డ్ కప్ క్రికెట్ మ్యాచ్‌కు స్కోరర్‌గా వినయ్ ఎన్నికయ్యాడు. తాడిపత్రి ఆర్డిటి సబ్ సెంటర్ తరపున క్రికెట్ ఆడారు. అనంతపురం తరపున అండర్ 16, 19 విభాగంలో జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించారు. గత ఆరేళ్ల నుంచి క్రికెట్లో అంపైర్, స్కోరర్గా ఎంతగానో రాణిస్తున్నాడు. వినయ్ ప్రస్తుతం ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్లో స్కోరర్గా సేవలందిస్తున్నాడు. ఐసీసీ ఉమెన్ క్రికెట్ వరల్డ్ కప్ 2025 మ్యాచ్లలో భాగంగా అక్టోబర్ 9 నుంచి 26 వరకు విశాఖపట్నంలో మ్యాచ్లు జరగబోయే మ్యాచ్‌లలో ఇంగ్లాండ్ వర్సెస్ న్యూజిలాండ్ మ్యాచ్ కు ఒక స్కోరర్‌గా వినయ్ ఎన్నిక అవ్వడం ఎంతో సంతోషకరమైన విషయం అన్నారు. ఎన్నికైన వినయ్ ను అనంతపూర్ డిస్టిక్ క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ భీమ లింగారెడ్డి, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అంపైర్స్ కమిటీ సభ్యులు, అనంతపూర్ అంపైర్స్ అండ్ స్కోరర్స్ అసోసియేషన్ సెక్రటరీ అస్సర్ ఖాన్, ఆర్డిటి కోచ్ యుగంధర్ రెడ్డి, తాడిపత్రి క్రికెటర్ అసోసియేషన్ సెక్రటరీ సాధిక్ వలి, సీనియర్ క్రీడాకారులు అభినందించారు.

అనంత గ్రామీణ బ్యాంక్ సేవలకు అంతరాయం

విశాలాంధ్ర-కూడేరు: మండల కేంద్రంలోని అనంత గ్రామీణ బ్యాంక్ యందు బ్యాంకింగ్ సేవలకు అంతరాయం జరుగుతున్నట్లు బ్యాంక్ మేనేజర్ రవి విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ అక్టోబర్ నెల9వ తేదీ సాయంత్రం 6గంటల నుండి 13వ తేదీఉదయం 10గంటల వరకు అన్ని ఆర్థికపరమైన బ్యాంకింగ్ సేవలు,అన్ని ఆన్లైన్ లావాదేవీలు యూపీఐ, మొబైల్ బ్యాంకింగ్, ఏటీఎం ఇంటర్నెట్ బ్యాంకింగ్, మొదలైన సేవలు అందుబాటులో ఉండవని ఈ సందర్భంగా మండల ప్రజలకు రైతులకు తెలిపారు. వారి ఆర్థిక లావాదేవీలను ప్రణాళికను రూపొందించుకోవలసినదిగా ఖాతాదారులకు తెలిపారు.

వాల్మీకి జయంతి వేడుకల్లో నాయకులు

విశాలాంధ్ర-గుమ్మగట్ట: రాయదుర్గం పట్టణంలోని వాల్మీకి జయంతి వేడుకలకు మండలంలోని నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా టీడీపీ పార్టీ క్లస్టర్ ఇంచార్జి కాల్వ సన్నన్న మాట్లాడుతూ ప్రపంచానికి రామాయణ ఇతిహాసాన్ని అందించిన మహర్షి వాల్మీకి రామనామాన్ని జపిస్తూ మహర్షిగా మారిన తీరు అందరికీ ఆదర్శనీయమని కొనియాడారు. ఆ మహనీయుడి జయంతి సందర్భంగా మండలంలోని ప్రజలందరికీ శుభాకాంక్షలు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కేపీ దొడ్డి నాగరాజు, రఘునాథ్ , 75 వీరాపురం సర్పంచ్ నాగరాజు,గొల్లపల్లి ముత్తయ్య, చారక్కి పాలయ్య తదితరులు పాల్గొన్నారు.

మహర్షి వాల్మీకి జీవితం అందరికీ ఆదర్శం

విశాలాంధ్ర-శెట్టూరు: మహర్షి వాల్మీకి జీవితం అందరికీ ఆదర్శం ఎంపీడీవో జిలాన్ భాష పేర్కొన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయం నందు వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ అద్భుతమైన మహా కావ్యమైన రామాయణాన్ని రచించి అందర గుండెల్లో నిలిచిపోయిన ఆదికవి ఎన్ని తరాలు మారినా, మహర్షి వాల్మీకి గారి బోధనలు మానవత్వానికి మార్గనిర్దేశం చేస్తూనే ఉంటాయి ఆయన ఆలోచనలను, ఆశయాలను ఆచరణలో పెడుతూ, మన జీవితాలను ధర్మపరంగా సమాజ సేవకు అంకితం చేస్తూ వాల్మీకి మహర్షి అడుగు జాడల్లో నడవాలని ఆనందంగా జీవించాలని కోరారు. ఏవో శ్రీనివాసులు,సీనియర్ అసిస్టెంట్ సరిత, టైపిస్ట్ మెర్సీ ఫ్లోరెన్స్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకి అడుగుజాడల్లో నడవాలి

విశాలాంధ్ర-బొమ్మనహాల్: బొమ్మనహాళ్ తహసిల్దార్ కార్యాలయంలో మంగళవారం వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు తాసిల్దార్ మునివేలు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల్లో వాల్మీకి సోదరులు ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు జరుపుకున్నారు మండలంలోని గోవిందవాడ ,ఉద్యహాల్, గోనెహాళ్ ,బొమ్మనహాళ్ ,నెమకల్ ,దర్గా పొన్నూరు, ఉం తకల్లు, కొలగనహళ్లి బండూరు , కురువళ్లి తదితరగ్రామాల్లోని వాల్మీకి మహర్షి విగ్రహాలకు పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఘనంగా జయంతి నిర్వహించారు వాల్మీకి సోదరులు మహర్షి వాల్మీకి అడుగుజాడల్లో నడవాలని కోరారు ఈ కార్యక్రమంలో సర్వే డీటీ లక్ష్మీకాంత్ నాయక్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ, వీఆర్వోలు నరసింహమూర్తి, యుగంధర్, నాగరాజు రావ్, కిరణ్ కుమార్, భీమప్ప, వాల్మీకి సోదరులు తదితరులు పాల్గొన్నారు.

నేడే రక్తదాన శిబిరం జయవంతం చేయండి

విశాలాంధ్ర-యాడికి: యాడికి మండల పరిధిలోని రాయలచెరువు గ్రామంలో ఏ ఏం మొబైల్స్ ,ఫ్యాషన్స్ యాజమాన్యం ఆధ్వర్యంలో మేఘ హెల్ప్‌యు ఫౌండేషన్, సేవా బ్లడ్ సెంటర్ వారి సహకారంతో బుధవారం రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఓ ప్రకటనలో నిర్వాహకులు తెలిపారు. రక్త దానం అనేది ప్రాణ దానంతో సమానమని రక్త దానం చేయడం వల్ల ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉండవని అది అపోహ మాత్రమేనని రక్తదానం చేయడం వల్ల మనలో కొత్త రక్తం ఉత్పత్తి అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున రక్తదాతలు పాల్గొని ఈ మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు తెలిపారు.

సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్ పోస్టర్ల ఆవిష్కరణ

విశాలాంధ్ర-ఉరవకొండ: సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్‌కి సంబంధించిన పోస్టర్లను మంగళవారం స్థానిక మండల విద్యాశాఖ కార్యాలయంలో విద్యాశాఖ అధికారులు ఈశ్వరప్ప, రమాదేవి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారులు మాట్లాడుతూ సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్ 2.0 సంస్కరణలపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. జీఎస్టీ అంశాలు, తగ్గింపు ధరల గురించి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీఎస్టీ 2.0 ద్వారా పొందగలిగే లాభాలు, నిత్యావసర వస్తువులపై తగ్గింపులు, సాధారణ ప్రజలకు అందే సౌకర్యాలు గురించి ప్రచారం అవసరమన్నారు. సెంట్రల్ హై స్కూల్ ఉపాధ్యాయులు శివప్ప, సిఆర్పిలు గంగప్ప, పర్వతన్న, సాయి గీతా, స్వచ్ఛభారత మండల కోఆర్డినేటర్ జయప్రకాష్ గౌడ్ విద్యార్థులు పాల్గొన్నారు.

ఈకేవైసీ చేసుకుంటేనే ఉపాధి

విశాలాంధ్ర - నార్పల : ఉపాధి హామీ పథకం కింద వేతనం పొందేవారు తప్పనిసరిగా ఈ-కేవైసీ చేయించుకోవాలని ఎంపీడీవో ఇన్చార్జ్ శేషారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఇన్చార్జ్ శేషారెడ్డి మాట్లాడుతూ ఉపాధి కూలి వెళ్ళేవారు తమ ఆధార్ కార్డు ను జాబ్ కార్డుకు అక్టోబర్ 13లోపు లింక్ చేసుకోవాలని సూచించారు. అలా లేని యెడల జాబ్ కార్డ్స్ దానంతటదే డిలీట్ అవ్వడం జరుగుతుందని సూచించారు. ఆధార్ లింక్ అయిన వారికీ మాత్రం పని కల్పించడం జరుగుతుందన్నారు. ఈ ప్రక్రియ చేయించుకోని వారికి పనికల్పించే అవకాశం లేదని సూచించారు. పనులకు హాజరయ్యే శ్రామికులకు ఈ-కేవైసీని తప్పనిసరి చేయడంతో కష్టించిన వారికి మాత్రమే వేతనాలు వారి ఖాతాల్లో జమ కానున్నాయి. వారంలో ఎన్ని రోజులు పని చేసినా పని చేసిన రోజులకు సంబంధించి ప్రతి సోమవారం వేతనాలు వారి ఖాతాల్లోనే నేరుగా జమ చేయనున్నారు.

స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్రలో ఉత్తమ అవార్డు

విశాలాంధ్ర-గుత్తి: మునిసిపాలిటీ జిల్లా స్థాయిలో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ గుత్తి కార్యక్రమాల ప్రగతి అవార్డులు - 2025లో మొదటి స్థానం కైవసం చేసుకున్న సందర్భంగా జిల్లా జిల్లా కలెక్టర్, అనంతపురం నుండి అవార్డు పొందిన స్వచ్ఛ వారియర్ సుంకన్న, పట్టణ ఆరోగ్య విభాగపు డ్రైవర్‌ను మునిసిపల్ కమీషనర్ బి.జబ్బార్ మియా శానిటరీ ఇన్స్ పెక్టర్ మహబూబ్ భాషా,మేనేజర్ రాంబాబు ఆర్.ఓ సతీష్ కమలాకర్ శాలువా కప్పి శుభాకాంక్షలుతో ప్రశంశలు తెలిపారు. ఈ సందర్భంగా కమీషనర్ బి.జబ్బార్ మియా గుత్తి మునిసిపాలిటీ కి అవార్డు రావడం చాలా గర్వకారణంగా ఉన్నదన్నారు. అనంతరం అవార్డు గ్రహీత సుంకన్న మాట్లాడుతూ నాకు వచ్చిన ఈ అవార్డును గుత్తి మునిసిపల్ కార్మికులకు అంకితమిస్తున్నానని నా అవార్డుకు మునిసిపాలిటీ పనులలో నాకు సహకరించి అవార్డు వచ్చేలా సహకారం అందించిన నా సహచర కార్మికులందరికి , సెక్రెటరీలకు, మునిసిపల్ సిబ్బందికి,శానిటరీ ఇన్స్ పెక్టర్ మహబూబ్ భాషా కమీషనర్ బి.జబ్బార్ మియాకు కృతజ్ఞతలు తెలుపుతున్నని సుంకన్న తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ అధికారులు, కార్మికులు సిబ్బంది, సచివాలయ శానిటేషన్ సెక్రెటరీలు, కార్మికులు పాల్గొన్నారు.

వాల్మీకి మహర్షికి ఘన నివాళులు

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణంలోని యల్లనూరు రోడ్డు సర్కిల్లో ఉన్న వాల్మీకి మహర్షి విగ్రహం వద్ద మంగళవారం టీడీపీ సీనియర్ నాయకుడు సూర్యముని ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి జయంతి కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే జెసి.అస్మిత్ రెడ్డి హాజరయ్యారు. మొదటగా ఎమ్మెల్యే జెసి.అశ్విత్ రెడ్డి వాల్మీకి మహర్షికి పూలమాలవేసి, ప్రత్యేక పూజలు చేసి, ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జెసి.అస్మిత్ రెడ్డి మాట్లాడుతూ వాల్మీకి మహర్షి రామాయణం రచించి, భారతదేశం యొక్క సాంస్కృతిక, సాంప్రదాయాలు, కలలను రచించారన్నారు. వాల్మీకి మహర్షి రామాయణాన్ని రచించకపోతే భారత దేశ ప్రజలు రామాయణాన్ని తెలుసుకునేవారు కాదని వాల్మీకి మహర్షిని కొనియాడారు. అనంతరం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సూర్యముని ఆధ్వర్యంలో అల్పాహార విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సోదరులు, తెలుగుదేశం, బిజెపి జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆట పోటీల్లో పాల్గొనాలి

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ సిద్దాపురంలో ఈనెల 9, 10వ తారీకులలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ తరపున అండర్ 14, అండర్ 17, అండర్ 19లో మండలంలోని ఉన్నత పాఠశాలలో చదివే బాలురు, బాలికలకు జోనల్ స్థాయిలో ఎంపికకు స్పోర్ట్స్ అండ్ గేమ్స్‌లో పోటీలు నిర్వహించబడును. ఈ పోటీలు మండల గేమ్స్ చైర్మన్ అయిన హెచ్ సిద్దాపురం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్ గౌరీ శంకర్, మండల గేమ్స్ కోఆర్డినేటర్ శ్రీమతి అనిత వ్యాయామ ఉపాధ్యాయులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పులకుర్తి వారి ఆధ్వర్యంలో నిర్వహించబడును. మండల విద్యాశాఖ అధికారులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటారు అని హెచ్ఎం గౌరీ శంకర్ తెలిపారు.

పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి

విశాలాంధ్ర-బొమ్మనహాల్: మండలంలోని ఉంతకల్లు, నేమకల్లు, గ్రామాల్లో పారిశుద్ధ్య పనులను, గ్రామాల్లో అభివృద్ధి పనులను మంగళవారం జడ్పీ సీఈవో శివశంకర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఉంతకల్లు గ్రామంలో చెత్త నుండి సంపద తయారీ కేంద్రం పరిశీలించారు. ఇంటింటి చెత్త సేకరణ తీరు, పారిశుద్ధ్యం పనులను ఎలా జరుగుతున్నాయి అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. నేమకల్లు గ్రామంలో ముఖ్యమంత్రి హామీల్లో భాగంగా రూ.రెండు కోట్ల 10లక్షలు మంజూరైన సిమెంట్ రోడ్లు, సీసీ డ్రైనేజీ పనులను పరిశీలించారు. 89శాతం పనులు పూర్తయినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయభాస్కర్, పీఆర్‌జెఈ జగదీష్, ఆర్డబ్ల్యూఎస్ మహేష్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆశా కార్యకర్తలు కష్టపడి పనిచేయాలి

విశాలాంధ్ర-యాడికి: ఆశా డే కార్యక్రమంలో భాగంగా యాడికి, రాయలచెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో జిల్లా మలేరియా అధికారి డి.ఓబుల్ ఆశా కార్యకర్తలతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఓబుల్ మాట్లాడుతూ ఆశా కార్యకర్తలు కష్టపడి పని చేయాలన్నారు. గ్రామాలలో తప్పక ఫ్రైడే డ్రైడే కార్యక్రమం నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసులు రాయలచెరువు ఎంపీహెచ్ఈఓ రామచంద్రనాయక్ సిహెచ్ఓ జుబేదా మేల్ సూపర్వైజర్లు షబ్బీర్ అహ్మద్ రాంప్రసాద్ గౌడ్ ఫిమేల్ సూపర్వైజర్లు సైదా బేగం శోభకుమారి మేల్ హెల్త్ అసిస్టెంట్ శరత్ మద్దిలేటి మైనుద్దీన్ ఏఎన్ఎంలు ఎంఎల్ హెచ్‌పీలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం

విశాలాంధ్ర-పామిడి: పామిడి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఇటీవల ప్రతిష్టాత్మకమైన 'స్వచ్ఛ అవార్డు' సాధించిన సందర్భంగా, ఆ విజయంలో కీలక పాత్ర పోషించిన పారిశుద్ధ్య కార్మికులను డాక్టర్లు, కమిటీ సభ్యులు ఘనంగా మంగళవారం సన్మానించారు. చిలకల రాజగోపాల్ ఈ అభినందన సభను నిర్వహించారు. పారిశుద్ధ్య కార్మికులను శాలువా, పూల మాలలతో రాజగోపాల్ సన్మానించారు. పారిశుద్ధ్య సిబ్బంది అంకితభావంతో పనిచేసి ఈ అవార్డును సాధించగలిగారని ఆయన కొనియాడారు.డాక్టర్ కమలాకర్ మాట్లాడుతూ, "అందరూ ఐకమత్యంగా పనిచేస్తే ఏ విజయాన్నైనా సాధించవచ్చునని ఈ 'స్వచ్ఛ అవార్డు' నిరూపించింది" అని సంతోషం వ్యక్తం చేశారు.

ప్రమాదాలు జరగకుండా చర్యలు

విశాలాంధ్ర - విడపనకల్లు: మండలం కేంద్ర సమీపంలో అత్యధికంగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని, తరచూ ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్లను గుర్తించి హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని ఉన్నత అధికారులు పేర్కొన్నారు. ప్రమాదం చోటు చేసుకున్న వెంటనే సంబంధిత విభాగాల అధికారులు, సిబ్బంది స్పందించి తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు. జరిగిన రహదారి భద్రతా కమిటీ సమావేశంలో పలు సూచనలు చేశారు. ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై, అనుసరించాల్సిన విధానాలపై మార్గదర్శకాలు జారీ చేశారు. ఉన్నతాధికారుల సూచనల మేరకు, రోడ్డు ప్రమాదాలను నివారించడానికి జాతీయ రహదారి అధికారుల సహాయంతో, సమీపంలోని ఎన్‌హెచ్-42లో ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతంలో వేగ పరిమితి బోర్డులు, సైన్ బోర్డులు, హెచ్చరిక బోర్డులను ఎస్సై ఖాజా హుస్సేన్ , సిబ్బంది ఏర్పాటు చేశారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 08, అక్టోబరు 2025

రాకేష్ కిషోర్‌పై రాజా ద్రోహం కేసు నమోదు చేయాలి

విశాలాంధ్ర-పెనుకొండ: దేశ ప్రధాన న్యాయమూర్తి గవాయిపై సోమవారం రోజున రాజేష్ కిషోర్ అనే న్యాయవాది దాడి చేయడం హేయమైన పద్ధతి అన్నారు. బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు శివరామకృష్ణ, పెనుకొండలో మంగళవారం అంబేద్కర్ సర్కిల్లో బైఠాయించి నిరసన తెలిపారు. బహుజన చైతన్య వేదిక సభ్యులు, ఫ్ల కార్డులు చేత పట్టుకొని, రోడ్డుపై బైఠాయించి రాజేష్ కిషోర్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు, సనాతన ధర్మం చెప్పిన సూక్తులు ఇవేనా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. శివరామకృష్ణ, మాట్లాడుతూ దేశ సర్వున్నత న్యాయస్థానంలో ప్రధాన న్యాయమూర్తి అయిన గవాయి కేసు విషయంలో తీర్పిస్తుండగా న్యాయవాది అయిన రాకేష్ కిషోర్ ప్రధాన న్యాయమూర్తిపై షూ విసరడం హేయమైన చర్య అన్నారు, ప్రధాన న్యాయమూర్తి గవాయి తన తీర్పును ప్రకటిస్తున్నప్పుడు దాన్ని జీర్ణించు కోలేక ఆయనపై రాజేష్ కిషోర్ దాడి చేయడం ఎంతవరకు న్యాయమన్నారు, సనాతన ధర్మాన్ని పాటించే రాజేష్ కిషోర్‌పై చర్యలు తీసుకోవాలని, అతని లా సర్టిఫికెట్ క్యాన్సిల్ చేయాలని, అతనిపై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. దేశ సర్వోన్నత ప్రధాన న్యాయమూర్తి పై దాడి చేసిన రాజ్య కిషోర్‌పై రాజా ద్రోహం కేసు నమోదు చేయాలన్నారు, న్యాయమూర్తుల పైన, అధికారుల పైన, పోలీసుల పైన ఎవరైనా ఇలాంటి దాడులు చేస్తే బహుజన చైతన్య వేదిక వదిలిపెట్టే సమస్య లేదని, వారికి న్యాయం జరిగేంత వరకు మేము పోరాడుతామని, భవిష్యత్తులో ఎవరు ఇలాంటి దాడులు చేయకుండా గట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, సమాజంలో ప్రతి ఒక్కరిని గౌరవించాలని ఆయన తెలిపారు. భవిష్యత్తులో ఎవరైనా ఇలాంటి పనులకు పాల్పడితే వారికి భవిష్యత్తు లేకుండా చేస్తాం ఖబర్దార్ అంటూ హెచ్చరించారు,ఈ కార్యక్రమంలో బాబు ప్రసాద్, రవికుమార్ ,రామాంజినప్ప, రామాంజినేయులు, ఏం ఎస్ మూర్తి, ఆంధ్ర్యూస్, తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీలకు
జిల్లా స్వచ్ఛ ఆంధ్ర అవార్డులు
మంత్రిచే ఉత్తమ అవార్డులు అందుకున్న సర్పంచులు

విశాలాంధ్ర - హిందూపురం : ప్రభుత్వ ఆశయానికి అనుగుణంగా గ్రామపంచాయతీ ప్రజలకు కనీస సౌకర్యాలతోపాటు, ప్రజల ఆరోగ్యం బాగు కోసం పరిశు భ్రతలో ప్రత్యేక శ్రద్ధవహించి ఇటు ప్రజల్లో, అటు అధికారులు ప్రశంసలు అందుకున్న మూడు గ్రామపం చాయతీలు జిల్లా స్వచ్ఛ ఆంధ్ర అవార్డుకు ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా హిందూపురం రూరల్ పరిధిలోని కిరికెర, (మేజర్ పంచాయతీ) తూము కుంట, లేపాక్షి మండలంలోని బిసలమానే పల్లి పంచాయతీల్లో సర్పంచులు కార్యదర్శులు సంయుక్తంగా పరిశుభ్రమైననీటి సరఫరాతో పాటు డ్రైనేజీలు, వీధులు శుభ్రపరచడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు తమవంతు కృషి చేయడంతోపై పేర్కొన్న మూడు పంచాయతీలు జిల్లా స్వచ్ఛ ఆంధ్ర అవార్డుకుఎంపిక చేశారు. ఈ నేపథ్యంలో పుట్టపర్తి లో జిల్లా కలెక్టర్. శ్యాం ప్రసాద్, డిపిఓ. సమత, ఎమ్మెల్యే సింధూర రెడ్డి సమక్షంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ చేతుల మీదుగా జిల్లా స్వచ్ఛ ఆంధ్ర అవార్డు అందుకున్న జిల్లా ఉత్తమగ్రామ పంచాయతీ లుగా ఎంపికైన ఆయా సర్పంచులు కిరీకెర వైఎస్. భాగ్యమ్మ, తూముకుంట రత్నమ్మ, బిసలమానేపల్లి నాగేం ద్రలకు, పంచాయతీ కార్యదర్సులైన కిరికెర నారాయణ, తూముకుంట కెంచ రాయప్పలకు మంత్రి సత్య కుమార్ యాదవ్ కలెక్టర్ శ్యాం ప్రసాదు స్వచ్ఛఆంధ్ర అవార్డు (ప్రశంస పత్రం) అందించి అభినందించారు, ప్రభుత్వ ఆశయానికి అనుగుణంగా ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉంటూ, కనీస మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యతిస్తూప్రత్యేకంగా పరిశుభ్రత పర్యావరణ పట్ల దృష్టి సారించడంతో జిల్లా స్వచ్ఛఆంధ్ర అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని సర్పంచులు పేర్కొన్నారు. తమ పాలన ఉన్నంతవరకు పంచాయతీల అభివృద్ధి కోసం మరింత కృషి చేస్తామన్నారు.

విజ్ఞాపన సభను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-రొళ్ల: ఈ నెల 11వ తేదీన విజయవాడ ధర్నా చౌక్‌లో జరిగే విజ్ఞాపన సభకు 1998 డీస్సీ ఎం.టి.ఎస్ ఉపాధ్యాయులు హాజ రై సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు మంగళ వారం మండల కేంద్రంలోని స్థానిక లక్ష్మీనరసింహస్వామి కమ్యూనిటీ భవన ంలో ఉపాధ్యాయులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ 1998 ఎంటిఎస్ ఉపాధ్యాయులను(రెగ్యులర్) క్రమబద్ధీకరించాలని ఉపాధ్యాయుల పదవి విరమణ వయసు 60 సంవత్సరాల నుండి 62 సంవత్సరాలకు పెంచాలని 12 నెలలు పెండి ంగ్లో ఉన్న జీతాలను వెంటనే విడుదల చేయాలని వారికి హెల్త్ కార్డ్ ఇవ్వాలన్నారు. ఉపాధ్యాయుల పదవి విరమణ తర్వాత 25000 వేలు పెన్షన్లు ఇవ్వాలని తదితర సమస్యలపై ప్రభుత్వానికి విన్నవించాలని తెలిపారు. మడకశిర నియోజకవర్గంలో అమరాపురం గుడిబండ రొళ్ల,అగళి మండలాల్లో పనిచేస్తున్న 1998 ఎం.టి.ఎస్ ఉపాధ్యాయు లు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.

సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్‌పై అవగాహన

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండలోని ఉద్యానవన శాఖ కార్యాల యం నందు మంగళవారం ఏపీఎంఐపి సుదర్శన ఆధ్వర్యంలో ఏపీఎం ఐపీ డిసిటిసికి హెచ్‌ఓఎస్‌కి డిహెచ్‌ఓకి కేంద్ర ప్రభుత్వం తగ్గించే టువంటి జీఎస్టీపై అవగాహన కల్పిస్తూ రైతులకు సూక్ష్మ నీటి పరిక రాలు సేద్య పరికరాలు వాటి గురించి రైతులకు అవగాహన కల్పిం చాలని కోరుతూ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామా లలో రైతులకు రైతు పరికరాల గురించి వాటిపై జీఎస్టీ తగ్గించడం గురించి తెలపాలని ఏపీఎంఐపి పిడి సుదర్శన్ తెలిపారు.

ఎన్టీఆర్ వైద్య సేవలు బంద్

విశాలాంధ్ర-ధర్మవరం: ఈనెల 10వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా ఎన్టీఆర్ వైద్య సేవలు బంద్ చేస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ స్పెషాలిటీ హాస్పిటల్ అసోసియేషన్ అధ్యక్షులు కే.విజయ్ కుమార్, కార్యదర్శి సిహెచ్. అవినాష్, ఉపాధ్యక్షులు ఎస్విఎల్. నారాయణరావు, టి.చంద్ర మౌళీశ్వర రావు, కోశాధికారి నాగ మల్లేశ్వరరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ వైద్య సేవ నెట్వర్క్ ఆసు పత్రుల బతుకు భారమైందని నడక కష్టమైందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కష్టాలలో ఉన్న మా స్పెషాలిటీ హాస్పిటల్ సమస్యలను ప్రభు త్వ దృష్టికి తీసుకొని వెళ్ళినా కూడా ప్రయోజనం లేదు అని వారు స్పష్టం చేశారు. ఇంతకాలం మీకు సేవ చేయడం జరిగిందని ఈ కష్టకాలంలో మాకు అండగా నిలవాలని వారు ప్రజల్ని కోరారు.

ప్రభుత్వ స్థలాలు కాపాడండి : సీపీఐ

విశాలాంధ్ర-తలుపుల: మండల కేంద్రంలో ప్రభుత్వ స్థలాలు కొంత మంది దౌర్జన్యంగా ఆక్రమించుకుంటున్నారని వాటిని కాపాడాలని మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం నందు తహశీల్దార్ రెడ్డి శేఖర్‌కు సిపిఐ ,అనుబంధ సంస్థ డిహెచ్పిఎస్ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతు చట్టప రమైన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వ భూమిలో బోర్డులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ జగిలి ఈశ్వరయ్య, డిహెచ్పిఎస్ అంజన్ బాబు, ఎల్వి రమణ, భరత్ కుమార్ రెడ్డి, చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

క్షుద్ర పూజలు కలకలం..

విశాలాంధ్ర-చిలమత్తూరు: పోలీస్ స్టేషన్ ప్రహరీ గోడకు ఆనుకొని అర్ధరాత్రి క్షుద్ర పూజలు కుంకుమ నిమ్మకాయలు దుస్తులు వేసి భయా నక పూజలు నల్ల బొగ్గు పొడితో ముగ్గు వేసి దానిపై నిమ్మకాయలు, కుంకుమ వేసి ఒక భయాన్ని సృష్టించే విధంగా క్షుద్ర పూజలు పోలీస్ స్టేషన్లో రాత్రి వేళల్లో పోలీసులు విధి నిర్వహణలో ఉన్నప్పటికీ వెనక భాగంలో క్షుద్ర పూజలపై పలు అనుమానాలు ఎవరికోసం ఈ ప్రయోగం చేశారన్నదానిపై పోలీసు వర్గాల్లో ఆందోళన వ్యక్తమవుతోంది ఎవరు చేశారు. ఈపూజలు ఎందుకు చేశారో.. అన్నదానిపై చిలమత్తూరు మండల కేంద్రంలో చర్చ నడుస్తోంది.. ఊరి బయట చేసే క్షుద్ర పూజలు పోలీస్ స్టేషన్ వద్ద చేయడం వెనుక ఎవరి పని అయిఉంటుందని పోలీసులు గుసగుసలాడుకుంటున్నారు.

పద్ధతులు పాటించి అధిక దిగుబడి సాధించండి

విశాలాంధ్ర - అగళి : రైతులు పంట సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు పాటించి అధిక దిగుబడి సాధించాలని ఎఓ నాగరాజు తెలిపారు. మండలంలోని ఇనగలూరు గ్రామంలో రాగి పంటలో మేలైన యాజమాన్య పద్ధతులపై మంగళవారం పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ పొలంబడి కార్యక్రమంలో భాగంగా మట్టి నమూనా తీసి మట్టి పరీక్ష ఏవిధంగా చేసుకోవాలి దానివల్ల కలిగే ఉపయోగాలు మట్టి పరీక్ష పత్రంపై పూర్తి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రైతులు, ప్రజాప్రతినిధులు రైతు సేవ కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

జాబ్ మేళా సద్వినియోగం చేసుకోండి



విశాలాంధ్ర - హిందూపురం : ఎస్.డి.జీ.ఎస్. కాలేజ్ నందు ఈనెల 10వ తేదీన ఉదయం 9 గంటల నుండి, శ్రీసత్య సాయి జిల్లా, హిందూ పురం నందు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యా భివృద్ధిసంస్థ ఆధ్వర్యంలో, సుమారు 15 బహుళ జాతీయ కంపెనీలు హాజరవుతున్నారని, ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువతీ, యువకులు తప్పకుండా సద్విని యోగం చేసుకోవాలని, మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి సురేంద్ర తెలిపారు. మరిన్ని వివరాలకు , 9676706976 నెంబర్‌లో సంప్రదించాలని తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు వెబెసేట్‌లో రిజిస్టర్ చేసుకోగలరన్నారు. ఈ కార్యక్రమంలో టిపిఎస్ చంద్రమ్మ, జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ అధికారి హరికృష్ణ, స్కిల్ హబ్ కోఆర్డినేటర్ శివప్రసాద్, ఏడి చేనేత , జౌళి శాఖ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

తోటల సంరక్షణపై అవగాహన

విశాలాంధ్ర-నంబులపూలకుంట: మండలంలోని గోపాలపురం, వెలిచె లమల గ్రామాల్లో "పొలం పిలుస్తోంది" కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి వి.లోకేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు భాస్కర్ రెడ్డి, ఈ.నారాయణ నాయక్ సాగు చేస్తున్న మామిడి తోటలను ఉద్యాన అధికారి ప్రతాప్ రెడ్డి సందర్శించి చీడపీడల నియంత్రణ, తోటల యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఇఎస్ ఫీల్డ్ కోఆర్డినేటర్లు మణి సుధ, సుభాషిణి, మహేష్ నాయక్, రైతు సేవా కేంద్రం సిబ్బంది రాధ, వైస్ సర్పంచ్ వెంకటయ్య, బసిరెడ్డి, రమణయ్యతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

అలరించిన నాట్యం
ప్రశంసలు అందజేసిన మంత్రి ప్రతి కుమార్ యాదవ్

విశాలాంధ్ర-ధర్మవరం : శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి లో శిల్పారామం లో జరిగిన స్వచ్ఛ అవార్డ్స్ కార్యక్రమంలో ధర్మవరం పట్టణానికి చెందిన మానస నృత్య కళా కేంద్రం అధ్యక్షురాలు ఆర్. మానస వినాయకుని పాటతో నృత్యం చేసిన వైనం అధికారులను అందరినీ ఆకట్టుకుంది.ఈ సందర్భంగా ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, కలెక్టర్ శ్యాం ప్రసాద్‌లు నాట్యం చేసిన విద్యార్థినీలను అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి, ఎమ్మెల్యే, కలెక్టర్ మాట్లాడుతూ ఇంత చిన్న వయసులో చదువుతోపాటు నృత్యాన్ని కూడా అలవర్చుకొని ఎంతోమందికి ఈ కళను నేర్పించడం నిజంగా అభినందించదగ్గ విషయమని వారు తెలిపారు. ఇప్పటికే కళాకారిని మానస జిల్లాలోనే కాకుండా ఇతర రాష్ట్రాలలో కూడా మంచి గుర్తింపు పొందడం పట్ల వారు ప్రత్యేకంగా అభినందించారు. ఇటువంటివారు జిల్లాకే గర్వకారణం అని తెలిపారు. గురువు మానస మాట్లాడుతూ మాకు కలెక్టర్, మంత్రి, ఎమ్మెల్యే ఇటువంటి అవకాశాన్ని కల్పించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.

మద్యాన్ని అరికడుదాం..

విశాలాంధ్ర-ధర్మవరం: అక్రమ మద్యాన్ని అరికట్టుటలో అధికారులు మరింత కృషి చేయాలని అనంతపురం ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ అసిస్టెంట్ సూపరిటెంట్ శ్రీరామ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు ధర్మవరం పట్టణంలోని ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తదుపరి పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం కార్యాలయంలో అధికారులతో, ఇబ్బందితో సమావేశాన్ని నిర్వహించారు. తదుపరి వారు మాట్లాడుతూ స్పూరియస్ లిక్కర్ ఎక్కడ ఉన్న కేసులు నమోదు చేయాలని, ఎన్డిపిఎల్ కేసులు, నాటు సారా కేసులు నమోదు చేయాలని, దాడులు విరివిగా చేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ చంద్రమణి, సబ్ ఇన్స్పెక్టర్ చాంద్బాషా, సిబ్బంది నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గౌరీ పౌర్ణమి వేడుకలు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని మార్కెట్ యార్డ్ దగ్గర బత్తలపల్లి రోడ్, సైదం వారి తోట ,అరుణాచలేశ్వర్ నగర్ లో గల రమణ మహర్షి ఆశ్రమంలో గౌరీ పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు వ్యవస్థాపకులు చిప్పల వెంకప్ప తెలిపారు. ఈ సందర్భంగా స్వచ్ఛమైన గోమాత నెయ్యితో మహాదీపమును వెలిగించి భక్తాదులు దర్శించుకున్నారు. తదుపరి భక్తులచే అక్షర మణిమాల పారాయణమును కూడా నిర్వహించారు. తదుపరి మధ్యాహ్నం నారాయణ సేవను ఏర్పాటు చేశారు. తొలుత రమణ మహర్షి చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమం రమణ మహర్షి ఆశ్రమం ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తాదులు పాల్గొన్నారు.

నిత్య స్ఫూర్తి ప్రదాత వాల్మీకి

విశాలాంధ్ర - చిలమత్తూరు : మండల పరిధిలోని వీరాపురం పంచాయతీ లక్ష్మీపురం గ్రామంలో మహిళలు ఉపవాస దీక్షతో పుర వీధుల గుండా జ్యోతుల ఉత్సవం నిర్వహించి మహర్షి వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి మహర్షిని సుందరంగా అలంకరించి ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు చిలమత్తూర్ సింగల్ విండో అధ్యక్షులు చెన్నమ్మ, ముద్దన్న, లింగప్ప, బంగారు చలపతి, డీలర్ గంగాధర్ తదితరులు హాజరై మాట్లాడుతూ మానవ సమాజానికి మార్గదర్శకం చేసిన రామాయణాన్ని లిఖించిన మహోన్నత వ్యక్తి వాల్మీకి మహర్షి, దాదాపు 24 వేల శ్లోకాలతో రచించిన రామ రమ్యమైన కావ్యం రామాయణ గ్రంథం భారతీయుల సొంతమన్నారు. ప్రతి ఒక్కరూ వాల్మీకి అడుగుజాడల్లో నడుద్దాం సనాతన ధర్మస్థాపనకు కృషి చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో గంగాధరప్ప, గంగులప్ప,రాజప్ప తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వాల్మీకి జయంతి

విశాలాంధ్ర-రొళ్ల: రామాయణం రచించి శ్రీరాముడి గొప్పతనాన్ని ప్రపంచానికి చూపిన వాల్మీకి మహర్షి జయంతిని వాల్మీకి కులస్తులు వాల్మీకి జయంతిని ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో ఉన్న వాల్మీకి విగ్రహానికి పూలమాల వేసి జయంతి వేడుకలను వాల్మీకులు ఘనంగా జరిపారు. వాల్మీకి సోదరులు,వేద పండితుల ద్వారా ప్రత్యేక పూజలు,వ్రతం చేయించి వేద మంత్రాలతో వాల్మీకి మహర్షి విగ్రహానికి పూజలు చేశారు. భక్తాదులకు తీర్థ ప్రసాదాలు అందించారు వాల్మీకి సోదరులు అన్నదానం నిర్వహించారు. సింగల్ విండో అధ్యక్షులు దాసరెడ్డి,కిరణ్ కుమార్ సందీప్,ప్రదీప్ శేఖరప్ప,నాగేంద్రలు పాల్గొన్నారు.

స్పందించిన మండల వ్యవసాయ అధికారి

విశాలాంధ్ర-గుడిబండ: గుడిబండ మండలంలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు మనకున్న తరుణంలో నిన్నటి రోజు విశాలాంధ్ర పత్రికలో ప్రచురితమైన తీవ్ర వర్షాభాగం... నష్టపోతున్న రైతాంగం... అనే వార్త కథనాన్ని ప్రచురించడంతో మండల వ్యవసాయ అధికారి వీరనరేష్, మండలంలోని చిగతుర్పి గ్రామ రైతు నరసింహమూర్తి రైతు దగ్గర లో సాగుచేసిన కంది వేరుశనగ పంటను ఆయన సందర్శించి రైతు దగ్గర వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ విషయాన్ని జిల్లా ఉన్నతాధికారులకు వేరుశనగ వర్షాభావం తక్కువ నామోదంపై నివేదిక పంపిస్తున్నట్లు ఆయన ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

కల్తీ మద్యం అమ్మితే కఠిన చర్యలు

విశాలాంధ్ర-కదిరి: కల్తీ మద్యం అమ్మితే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య పేర్కొన్నారు. మంగళవారం కదిరి ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ ని ఆకస్మికంగా తనిఖీ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ కదిరి,తనకల్లు ఎక్సైజ్ సీఐలతో నేరాలపైఆరా తీశారు. ఇటీవల మొలకలచెరువులో దొరికిన కల్తీ మద్యంపై మాట్లాడుతూ అన్ని ప్రాంతాలలో దాడులు నిర్వహించి కల్తీ మద్యంపై నిఘా ఉంచాలని ఆదేశించారు.జనవరి నుంచి సెప్టెంబర్ వరకు నమోదైన కేసు వివరాలు సీఐ రామ్మోహన్ అడిగి తెలుసుకున్నారు. నాటు సారాయి తయారీ, విక్రయాలు, రవాణా వంటి అసాం ఘిక కార్య కలాపాలను కట్టడి చెయ్యాలన్నారు.పోలీస్,ఎక్సైజ్, రెవెన్యూ, పంచా యతీరాజ్ శాఖ,అటవీ శాఖల సహాయంతో తయారీదారులపై ఉక్కు పాదం మోపాలన్నారు.నాటు సారాయి తయారీకి పదేపదే సహకరిస్తున్న వ్యక్తుల పైన పీడీ యాక్ట్ నమోదు చేయాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. లైసెన్స్ కలిగిన మద్యం దుకాణదారులు నియమ నిబంధనలతో పాటించాలన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి

విశాలాంధ్ర-రొళ్ల: సీజనల్ వ్యాధుల పట్ల దోమల ద్వారా వ్యాపించే వ్యాధులపై గ్రామాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి డాక్టర్.శివానంద, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ షమీఉల్లా పేర్కొన్నారు మంగళవారం మండల పరిధిలోని రత్నగిరి హెల్త్ అండ్ వెల్ నెస్ సెంటర్లో వైద్యాధికారి డాక్టర్.శివనందా, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ షమీఉల్లా ఆధ్వర్యంలో ఏఎన్ఎం,ఎంఎల్ హెచ్.పి ఆశా కార్యకర్తలకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే సీజనల్ వ్యాధులు , దోమల ద్వారా వ్యాపించే వ్యాధులపై అవగాహన కల్పించారు. అనంతరం సీజనల్ వ్యాధులపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైసర్ శ్రీలక్ష్మీ,ఆరోగ్య కార్యకర్తలు వెంకట్రామిరెడ్డి, పవన్ కుమార్ మరియు ఏఎన్ఎంలు ఎమ్.ఎల్.హెచ్.పిలు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

వాల్మీకి అడుగుజాడల్లో నడవాలి

విశాలాంధ్ర - అమడగూరు : మండల పరిధిలోని కంచరవాండ్లపల్లి గ్రామంలో మంగళవారం యూత్ అసోసియేషన్ సభ్యులు వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వాల్మీకి సంఘం నాయకులు మాట్లాడు తూ మహా పుణ్య కవి వాల్మీకి మహర్షి రామాయణాన్ని రచించి కారణజ న్ముడయ్యాడని, వాల్మీకి జీవితంలో పాప పుణ్యకర్మాలను ప్రక్షాళన చేశాడన్నారు. చారిత్రాత్మక పురుషుడైన సీత రాముని జీవిత చరిత్ర రామాయణాన్ని రచించిన గొప్ప తపస్యాలని ఆయన జీవితాన్ని, రచించిన రామాయణాన్ని భారతీయు లందరూ ప్రామాణికంగా తీసుకోవాలన్నారు. మా స్వగ్రామంలో ప్రతి ఏటా వాల్మీకి జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకుంటామని, భక్తులకు అన్నదాన కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు.

పంట కోత ప్రయోగం

విశాలాంధ్ర-ధర్మవరం: మండల పరిధిలోని కునుతూరు గ్రామంలో సాకే సాలమ్మ, వెంకటరామిరెడ్డికి చెందిన పొలాల్లో వర్షాధారము కింద సాగుచేసిన వేరుసెనగలో పంట కూత ప్రయోగం నిర్వహిం చడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి ముస్తఫా తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిర్దేశిత 25 చదువు మీటర్ల విస్తీర్ణంలో 1450 గ్రాములు, 1320 గ్రాములు చొప్పున దిగుబడి రావడం జరిగిందన్నారు. ప్రతి పంటకు రసాయనిక ఎరువులు తక్కువగా వాడుతూ, పంట రక్షణ పట్ల రైతులు ప్రత్యేక శ్రద్ధను ఘనపరచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఓ లక్ష్మీ నరసింహ శర్మ, వీహెచ్ఏ. చరిత, ఎంపీఓ. సుమిత్ర, రైతులు పాల్గొన్నారు.

మెరిట్ విద్యార్థులకు బహుమతి ప్రధానం

విశాలాంధ్ర-ధర్మవరం: రెండో,నాలుగో సెమిస్టర్ ఫలితాల నందు మెరిట్ మార్కులు సాధించిన విద్యార్థులకు శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాల యాజమాన్యం బహుమతి ప్రధానం చేసింది. ఈ సందర్భ ంగా కళాశాల నందు కరస్పాండెంట్ భాస్కర్ రెడ్డి డైరెక్టర్ బాలం లక్ష్మీనా రాయణ రెడ్డి ,ప్రిన్సిపాల్ కరణం హర్షవర్ధన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో స్టాటిస్టిక్స్ సీనియర్ అధ్యాపకులు నరేష్ అతిథిగా హాజరై విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థులను ప్రోత్స హించే విధానాన్ని మొదటగా ప్రవేశ పెట్టిన స్టాటిస్టిక్స్ అధ్యాపకులు నరేష్ మరియు కంప్యూటర్ అధ్యాపకులు శామీర్ భాష అని, ఈ సాంప్రదాయాన్ని మున్ముందు కూడా కొనసాగిస్తామని వారు తెలిపారు. మార్కులతో పాటు సబ్జెక్ట్ నాలెడ్జ్ పెంచుకున్నప్పుడే ఈ పోటీ ప్రపంచంలో మనుగడ సాగించడం సాధ్యం అవుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి రమేష్,అధ్యాపకులు కృష్ణయ్య, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకి జీవితం ఆదర్శంగా తీసుకోవాలి

విశాలాంధ్ర-అమరాపురం: అమరాపురంలో వాల్మీకి జయంతి ఉత్సవాలు గ్రామీణ ప్రాంతాల్లో జరుగుతున్నాయి. మండల పరిధిలోని కెంకేర ,హాలుకూరు గ్రామాల్లో మంగళవారం వాల్మీకి జయంతి ఉత్సవాలు జరిగాయి. రామాయణ మహాభారతాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన ఏకైక మహా పురుషుడు వాల్మీకి అని అలాంటి మహానుభావునీ జయంతిని గ్రామీణ ప్రాంతాల్లో కూడా జరుపుకోవడం గమనార్హం. వాల్మీకి కులస్తులు వారి మహిళలు జ్యోతులతో ఊరేగుతూ వాల్మీకి విగ్రహానికి పూజలు నిర్వహించారు. పండుగ వాతావరణంలా నెలకొని చిన్నపిల్లలతోపాటు మహిళలు ఎంతో సంతోషంగా వాల్మీకి జయంతిని జరుపు కొన్నారు. డప్పు వాయిద్యాల మధ్య జ్యోతులను తలపై మోసుకొని ఊరేగుతూ వాల్మీకి చిత్రపటానికి పుష్ప అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం అన్నదాన కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేశారు.

ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

విశాలాంధ్ర-నల్లమాడ: మండల కేంద్రములోని ఎంపీడీఓ కార్యాల యంలో మంగళవారం వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ జి.శ్రీనివాసులు మాట్లా డుతూ మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాల ర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు, మండలం విద్యాశాఖాధికారి వేమనారాయణ, ఏపీఓ రఘునాథరెడ్డి, ఏఓ శ్రీనివాసరెడ్డి, ఈసీ శ్రీనివాసరెడ్డి, బాలమురలి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, బుధవారం 08, అక్టోబరు 2025

జీఎస్టీ తగ్గింపుతో అన్ని వర్గాలకు లబ్ది

విశాలాంధ్ర-రాప్తాడు : జీఎస్టీ తగ్గింపుతో రాష్ట్రంలో అన్ని వర్గాలకు లబ్ది చేకూరిందని, దీంతో ప్రభుత్వానికి రూ.8వేల కోట్ల భారం పడిందని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రాప్తాడు జెడ్పీ ఉన్నత పాఠశాలలో సూపర్ జీఎస్టీ-సూపర్ సేవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా రాప్తాడులోని వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పాఠశాల వద్దకు ర్యాలీగా చేరుకున్నారు. విద్యార్థులకు జీఎస్టీ పై వ్యాసరచన పోటీలు, చిత్రలేఖనం పోటీలు నిర్వహించగా మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. పాఠశాలలో విద్యార్థులందరికి సొంత ఖర్చులతో నోటు పుస్తకాలు అందజేశారు. ఆ తర్వాత పాఠశాల ఆవరణంలో 80 లక్షలతో నిర్మించిన లైబ్రరీ భవనాన్ని ప్రారంభించారు. పాఠశాల ఆవరణంలో అదనపు గదుల నిర్మాణం ఇతర వాటి గురించి ఉపాధ్యాయులు ఎమ్మెల్యే సునీత దృష్టికి తీసుకురాగా వాటన్నిటిని త్వరలోనే మంజూరు చేయిస్తామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే ప్రభుత్వం చేసే కార్యక్రమాల గురించి తెలుసుకోవాలన్నారు. జీఎస్టీ పై చక్కగా అందరికీ వివరించే విధంగా విద్యార్థులు వ్యాసరచన పోటీల్లో పాల్గొన్నారన్నారు. జీఎస్టీ గతంలో నాలుగు స్లాబులుగా ఉన్న కారణంగా ప్రజలపై భారం పడుతుందని భావించి రెండు స్లాబులకు తగ్గించారన్నారు. దీనివలన చదువుకునే పిల్లల దగ్గర నుంచి ఆసుపత్రికి వెళ్లే వృద్ధుల వరకు అన్ని వర్గాల వారికి మేలు జరిగిందన్నారు. చాలా వాటి మీద ధరలు కూడా తగ్గాయన్నారు. రాప్తాడు సమీపంలోని పండమేరు వంక వద్ద రూ.కోటి 60 లక్షల రూపాయలతో పార్కు నిర్మిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా రాప్తాడులో నూతనంగా నిర్మిస్తున్న అన్న క్యాంటీన్ ను పరిశీలించి పనులు వేగవంతంగా చేయాలని సూచించారు. కార్యక్రమంలో మండల ఇన్చార్జి ధర్మవరపు మురళి, మండల కన్వీనర్ పంపు కొండప్ప, ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శీనా, సర్పంచ్ సాకె తిరుపాలు, మరూరు సొసైటీ అధ్యక్షుడు గోనుగుంట్ల గోపాల్, గంగలకుంట రమణ, కిష్ట, నారాయణస్వామి, అధికారులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వాల్మీకుల సమస్యలను పరిష్కరించడమే మా ధ్యేయం

విశాలాంధ్ర-ధర్మవరం: వాల్మీకుల సమస్యలను పరిష్కరించడమే మా ధ్యేయమని, ధర్మవరం పట్టణములో త్వరలోనే వాల్మీకులకు కళ్యాణ మండపాన్ని నిర్మిస్తామని టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్, మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా తొలితా పరిటాల శ్రీరామ్ వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపనకు భూమి పూజ నిర్వహించారు. అనంతరం వాల్మీకి మహర్షి జయంతి వేడుకల్లో భాగంగా పట్టణంలోని వాల్మీకి విగ్రహానికి పరిటాల శ్రీరామ్, హరీష్ బాబు, చిలక మధుసూదన్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివారణ అర్పించారు. వారు మాట్లాడుతూ వాల్మీకి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్న సంఘం నాయకులను వారు అభినందించారు. త్వరలోనే వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలన్న కల కూడా నెరవేరుతుందని వారు స్పష్టం చేశారు.ఈ సందర్భంగా వారు 14 మందికి 9.05 లక్షలు విలువచేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులను టిడిపి కార్యాలయంలో పంపిణీ చేశారు. చేశారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, పరిటాల శ్రీరామ్కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ అన్ని వర్గాల వారికి వైద్యాన్ని చేరువ చేయాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం పరిపాలన చేస్తోందని తెలిపారు. ఇప్పటికే ధర్మవరం నియోజకవర్గంలో గతంలో ఎప్పుడూ లేనివిధంగా సీఎంఆర్ఎఫ్ ద్వారా ఎంతో మంది పేద ప్రజలకు ఆర్థికంగా సహాయాన్ని అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో లబ్ధి దారులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బిజెపిలో బిల్లే నంద్ర మిత్రబృందం చేరిక

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని 12వ వార్డు లోని కోట కురువ వీధికి చెందిన బిల్లే నందా తమ మిత్ర బిందెముతో కలిసి బిజెపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు పార్టీ కండువా కప్పి వారిని అధికారికంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం హరీష్ బాబు మాట్లాడుతూ బిజెపి సిద్ధాంతాలకు ఆకర్షితులై పార్టీ అభివృద్ధి దిశలో చేరిన వారు భాగస్వాములు కావాలని తెలిపారు. బిజెపి ఒక సాధారణ రాజకీయ పార్టీ కాదు అని, ఇది దేశం కోసం సమాజం కోసం భారతమాత గౌరవం కోసం పనిచేసే దేశ భక్తుల ఉద్యమం అని తెలిపారు. నేడు బిజెపి పార్టీ 20 రాష్ట్రాలలో అధికారంలో ఉందని వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఇప్పటికే ధర్మవరం నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్నామని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఓబులేసు, పట్టణ అధ్యక్షులు చంద్రశేఖర్, రూరల్ మండల అధ్యక్షులు చంద్ర, మైనారిటీ నాయకులు నబి రసూల్ తో పాటు లక్ష్మీనారాయణ, చంద్రమౌళి, పుల్లయ్య గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు వరలక్ష్మి, మహాలక్ష్మి, రాధమ్మ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర సుభిక్షం కొరకే గరుడ సేవలు

విశాలాంధ్ర-ధర్మవరం: రాష్ట్ర సుభిక్షం కొరకే గరుడ పౌర్ణమి సేవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ఆలయ అర్హత చైర్మన్ చెన్నం శెట్టి జగదీశ్వర ప్రసాద్, బాలయ్య ఈవో వెంకటేశులు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో గల శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయంలో పౌర్ణమి గరుడ సేవల కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా అర్చకులు, భాను ప్రకాష్, మకరంద బాబు, చక్రధర్, కోనేరాచార్యులు స్వామివారికి ప్రత్యేక పూజలను నిర్వహించి, ప్రత్యేక పల్లకిలో గరుడ సేవలో ఆసీనులు చేసి పట్టణ పురవీధులలో ఊరేగించారు. ఈ గరుడసేవ దాతలుగా అడహక్ ఆలయ చైర్మన్ చెన్నం శెట్టి జగదీశ్వర ప్రసాద్, ఆలయ కమిటీ వారు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ దాతల సహాయ సహకారములతో ఈ పౌర్ణమి గరుడ సేవలు నిర్వహించుట మాకెంతో సంతోషాన్ని కలిగించిందన్నారు. ప్రతినెలా జరిగే ఈ కార్యక్రమానికి దాతలు కూడా ముందుకు రావాలని వారు తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానములో నిర్వహించే విధంగా మన ధర్మావరంలో కూడా కొన్ని సంవత్సరాలుగా నిర్వహిస్తున్నామని తెలిపారు. స్వామివారిని వివిధ పూలమాలలతో అలంకరించిన వైనం భక్తాదులను విశేషంగా ఆకట్టుకుంది. అన్నమయ్య సేవా మండలి అధ్యక్షులు పొరాళ్ల పుల్లయ్య వారి శిష్య బృందం ఆలపించిన వైనం అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఆలయ మేనేజర్ రామశాస్త్రి, సిబ్బంది మల్లికార్జున, హరి, అధిక సంఖ్యలో భక్తాదులు పాల్గొన్నారు.

బాబుతోనే వాల్మీకులకు సమూచిత స్థానం

విశాలాంధ్ర - అగళి : ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే వాల్మీకులకు సమూచిత స్థానం దక్కిందని ఎస్ టి జాబితాలోకి చేర్చడానికి కేంద్రంతో సంప్రదింపులు జరుపుతున్నారని జిల్లా వాల్మీకి సంఘం ఉపాధ్యక్షులు కోడిపల్లి రమేష్ తెలిపారు. మంగళవారం అయన వాల్మీకి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈసందర్బంగా అయన మాట్లాడుతూ రాజకీయ ఉద్దండుడు, నాలుగు సార్లు సీఎం పీఠాన్ని అధిరోహించిన గొప్ప నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఆంధ్రప్రదేశ్లోని వాల్మీకుల తరపున తన విన్నాపాన్ని విన్నవిస్తున్నన్నారు. రాష్ట్రంలో వాల్మీకులు ఐదు జిల్లాల్లో ఎస్టీలుగా ఎనిమిది జిల్లాల్లో బీసీలుగాను కొనసాగుతున్నారని ప్రాంతీయ వ్యత్యాసాలను తొలగించి వాల్మీకులను ఎస్టీలుగా గుర్తించాలని అలాగే కేంద్రప్రభుత్వంతో సన్నితంగా ఉన్నా కారణంగా త్వరలో జరగనున్న శీతకాల అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంటుకు పంపి సమావేశాలలో వాల్మీకుల ఎస్టీ బిల్లును ఆమోదించాలని రాష్ట్రంలో ఉన్న 70లక్షల వాల్మీకులు మనస్పూర్తిగా కోరుతున్నారన్నారు. ఎన్నో ఏళ్ల తరబడి మన వాల్మీకి కులస్థులు ఎక్కువగా తెలుగుదేశం పార్టీకి మద్దతుగా నిలిచి మీ విజయంలో కీలకంగా వాల్మీకులు వ్యవహరించారన్న విషయం మీరు మర్చిపోవద్దని మనస్పూర్తిగా మీకు తెలియజేస్తున్నమన్నారు. దయవుంచి వాల్మీకి కులస్తుల్ని ఎస్టి జాబితాల్లో చేర్చాలని అలాగే మొన్నటి అసెంబ్లీలో వాల్మీకులను ఎస్టి జాబితాలో చేర్పించుట గురించి ఎమ్మెల్యే ఎం ఎస్ రాజు, కాలువ శ్రీనివాసులుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఘనంగా వాల్మీకి జయంతి

విశాలాంధ్ర - అగళి : రామాయణం రచించి శ్రీరాముడి గొప్పతనాన్ని ప్రపంచానికి చూపిన వాల్మీకి మహర్షి జయంతి ఘనంగా జరిగింది.శ్రీ సత్యసాయి జిల్లా అగలి మండలకేంద్రంలో మంగళవారం ఈ జయంతి వేడుకలను వాల్మీకులు ఘనంగా జరిపారు. వాల్మీకి సోదరులు,వేద పండితుల ద్వారా ప్రత్యేక పూజలు,వ్రతం చేయించి వేద మంత్రాలతో వాల్మీకి మహర్షి విగ్రహానికి పూజలు చేశారు. అనంతరం భక్తాదులకు తీర్థ ప్రసాదాలు అందించారు.వాల్మీకి సోదరులు అన్నదాన కార్యక్రమం ఓపన్న కుటుంబం లింగప్ప కట్టప్ప శివ ప్రసాద్ రాజన్న అంతరాష్ట్ర కోఆర్డినేటర్ మంజునాథ్, కృష్ణ, నాగరాజు, మహేష్,కరియా, మల్లికార్జున్,రాము, గంట నాగరాజు, మాజీ ఎంపిటిసి సీనప్ప, జగ,రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

విశాలాంధ్ర-యాడికి : మండల కేంద్రంలోని అంకాలమ్మ దేవాలయం వద్ద వాల్మీకి యూత్ ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా వాల్మీకి మహర్షి విగ్రహానికి వాల్మీకి సోదరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.వక్తలు మాట్లాడుతూ వాల్మీకి మహర్షి ఆదికవి, రామాయణ రచయితగా పేరుగాంచారని, ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని తెలిపారు. కిరాతకుడిగా మారిపోయినా తపస్సుతో మహర్షిగా మారిన ఆయన జ్ఞానాన్ని ప్రపంచానికి చాటిచెప్పారని గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో మేకల రామచంద్ర, పూలతోట శీను, బోయ పాండు, మాన్కింద రామాంజి, గుంత శీను, ఈ. నాగార్జున, పొట్టి రవి, పూలతోట మధు, ప్రసాద్, కాయల రమేష్, రామచంద్ర, మార్కే వీరేంద్ర, పెట్నికోట రాము, ఉప్పలపాడు శివ, చంద్రపల్లె రవిశంకర్, మిద్దె జనార్దన్, హరి, పూజారి రాజు తదితరులు పాల్గొన్నారు.

మానసిక వ్యాధులపై అవగాహన

విశాలాంధ్ర-ఉరవకొండ: రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశాడే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మానసిక ఆరోగ్య నిపుణుడు డాక్టర్ విశ్వనాథ రెడ్డి పాల్గొని కార్యకర్తలకు మరియు ఆరోగ్య సిబ్బందికి మానసిక ఆరోగ్యం గురించి అవగాహన కల్పించారు. అక్టోబర్ 4 నుండి 10 వరకు జరుగుతున్న ప్రపంచ మానసిక ఆరోగ్య వారోత్సవాల సందర్భంగా "ఆరోగ్య సేవల అందుబాటు -విపత్తులు మరియు అత్యవసర పరిస్థితుల్లో మానసిక ఆరోగ్యం అన్న అంశంపై అవగాహన కల్పించారు. వరదలు భూకంపం వడదెబ్బ మొదలగు ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు మానసిక సంసిద్ధత గురించి అవగాహన కల్పించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

విశాలాంధ్ర - గుత్తి: పట్టణంలో వాల్మీకి విగ్రహం వద్ద వాల్మీకి సంఘ నేతల ఆధ్వర్యంలో రామాయణ రచయిత ఆది కవి వాల్మీకి మహర్షి జయంతి కార్యక్రమంను అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి సోదరుల ప్రత్యేక ఆహ్వానంతో ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గుంతకల్లు నియోజకవర్గ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు గుత్తి, పామిడి ఇంచార్జ్ యువనేత గుమ్మనూరు ఈశ్వర్ పాల్గొని.ముందుగా వాల్మీకి సోదరులు టీడీపీ నాయకులు, కూటమి నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం గుమ్మనూరు ఈశ్వర్ వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గుత్తి పట్టణ, గుత్తి మండల వాల్మీకి సోదరులు, కూటమి నాయకులు,కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

విశాలాంధ్ర-ముదిగుబ్బ: ముదిగుబ్బ మండల కేంద్రంలోని హై స్కూల్ సర్కిల్ వద్ద వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను మంగళవారం మండల వాల్మీకి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మల మనోహర్ మాట్లాడుతూ "పరమ పవిత్రమైన రామాయణాన్ని ప్రపంచానికి వరంగా అందించి సామరస్యం, ప్రేమ, త్యాగం, నైతికత, ధర్మబోధ వంటి విశ్వమానవ విలువలను బోధించిన మహర్షి వాల్మీకి అందరి గుండెల్లో చిరస్థాయిగా నిలిచారు" అన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడిన తుమ్మల మనోహర్ "వాల్మీకి మహర్షి రచించిన రామాయణం మానవ జీవితానికి నైతిక దిశానిర్దేశం ఇచ్చిన మహాగ్రంథం. ప్రతి వ్యక్తి ఆ విలువలను ఆచరణలో పెట్టుకోవాలి" అని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండలంలోని వాల్మీకి సోదరులు, సంఘ సభ్యులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని మహర్షి చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు.

ఘనంగా వాల్మీకి జయంతి

విశాలాంధ్ర-రొద్దం: స్థానిక వాల్మీక నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం వాల్మీకి జయంతి పురస్కరించుకొని రొద్దం పురవీధుల గుండా పెద్ద ఎత్తున మహిళలు జ్యోతుల ఉత్సవం ర్యాలీగా నిర్వహించి పెద్ద ఎత్తున డప్పుల వాద్యాలతో బాణసంచా పేల్చుకుంటూ కేరింతలు ఈళ్లతోళ్లతో వాల్మీకి విగ్రహంనికి జ్యోతులు సమర్పించారు ఇదే సందర్భంగా మారెమ్మ దేవతకు ముత్యాలమ్మకు పెద్ద ఎత్తున జంతుబలి కార్యక్రమం నిర్వహించి బంధువులకు మిత్రులకు శ్రేయోభిలాషులకు అధికారలకు ప్రజా ప్రతినిధులకు విందు ఏర్పాటు చేశారు.

వాల్మీకి జయంత్సవాలకు జ్యోతుల ఉత్సవం

విశాలాంధ్ర-పెనుకొండ: మండల పరిధిలోని దుద్దేబండ గ్రామం నందు మంగళవారం శ్రీ మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా గ్రామంలోని మహిళలు, ప్రజలు పండుగ వాతావరణంలో జ్యోతుల మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమ నిర్వాహకులు రామకృష్ణ మాట్లాడుతూ వాల్మీకి మహర్షి సమాజానికి చేసిన సేవలు మానవ మనగుడకు ఆయన చూపిన మార్గము ఎనలేనిదని ఆయన మార్గాన్ని అనుసరిస్తూ ప్రజలు జీవించడం శుభ పరిణామం తెలుపుతూ వాల్మీకి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి జ్యోతులను సమర్పించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ, విశ్వనాథ్, ఆంజనేయులు, నరసింహులు, కుల్లాయప్ప, పోతిరెడ్డి, గ్రామ పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

గ్రామ గ్రామాన వాల్మీకి జయంతి

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ నగర పంచాయతీ పరిధిలోని బోయగిరి నందు వాల్మీకి విగ్రహానికి పూలమాలవేసి ఆయన జయంతికి కూటమి నాయకులు నివాళులర్పాయకులు, మండల పరిధిలోని మావుటూరు గ్రామం నందు మరియు వివిధ గ్రామాలలో వాల్మీకి జయంతి సందర్భంగా నివాళు లర్పించారు. ఆర్డీవో కార్యాలయం నందు ఆర్డీవో ఆనంద్ కుమార్ ఆర్డీవో ఆనంద్ కుమార్ వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వాల్మీకి సమాజానికి చేసిన సేవలు గురించి కొనియాడారు.

రామాయణాన్ని రచించిన వ్యక్తి వాల్మీకి

విశాలాంధ్ర-బుక్కపట్నం: రామాయణాన్ని రచించిన గొప్ప మహోన్నతమైన వ్యక్తి వాల్మీకి మహర్షి అని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలు పేర్కొన్నారు. వాల్మీకి జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలో రామాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రామాయణాన్ని రచించిన చరిత్రలో నిలిచిన గొప్ప మహోన్నత వ్యక్తి వాల్మీకి అని ఆయన జీవితం నేటి తరానికి ఆదర్శమని తెలిపారు. వాల్మీకి జయంతి సందర్భంగా వాల్మీకి ఉపగ్రహాన్ని వాల్మీకి జయంతి సందర్భంగా వాల్మీకి ఉత్సవ విగ్రహాన్ని గ్రామ పురవీధులలో ఊరేగించారు. కార్యక్రమంలో టౌన్ కన్వీనర్ కేశప్ప, వాల్మీకి సంఘం నాయకులు మిలటరీ రవి, గొర్ల కృష్ణ, మోహన, టీచర్ రవీంద్ర, అక్కులప్ప, లైవ్ స్టాక్ కార్పొరేషన్ డైరెక్టర్ యశోద, సామకోటి ఆదినారాయణ పెద్ద సంఖ్యలో వాల్మీకి సంఘం నాయకులు పాల్గొన్నారు.

సుప్రీం కోర్టు సీజేఐపై దాడికి పాల్పడడం అమానుషం

విశాలాంధ్ర-రాయదుర్గం : ఉన్మాదులు రోజు రోజుకు మించిపో సాక్షాత్తు భారత ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయ్ పై దాడికి ప్రయత్నించండం ప్రజాస్వామ్యానికి జరిగిన ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. నాగార్జున పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన సోమవారం రాయదుర్గం లో విలేకరుల లతో మాట్లాడుతూ న్యాయవాది రాకేష్ కిషోర్ విషయములో కోర్టు పరిదికి సంబంధలేని వాటిలో జోక్యం చేసుకుంటూ ఒక్కసారిగా తన షూ తీసి, సిజెఐపైకి విసిరేందుకు ప్రయత్నాన్ని అప్రమత్తమైన భద్రతా సిబ్బంది అడ్డుకోవడం జరిగిందని ఇలాంటి వారికి వెంటనే బుద్ధి చెప్పాలని నాగార్జున కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఐ నాయకులు దుర్గన్న విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు.

పలు సమస్యలపై తాహసీల్దార్కు వినతి

విశాలాంధ్ర-సోమందేపల్లి: మండలంలోని గొల్ల, యాదవ కులస్తులు అత్యధిక శాతం కలిగి ఉన్నామని అయితే గతంలో శ్రీ వేణు మాధవ యాదవ వెల్ఫేర్ సంఘంకు 2008 సంవత్సరం నుండి అనేకమార్లు మండలంలోని యాదవ సంఘానికి శ్రీకృష్ణుడు గుడి కమ్యూనిటీ భవనం కళ్యాణ మండపం భజన మందిరం తదితర వాటికోసం ఆర్డిఓ ,తాసిల్దార్, కార్యాలయాలకు ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని పలుమార్లు అర్జీలను సమర్పించుకోవడం జరిగిందని తెలిపారు.

నార్పలో ఘనంగా వాల్మీకి జయంతి

విశాలాంధ్ర - నార్పల : మండల కేంద్రంలోని దూల్పేట్ కాలనీలో ఉన్న వాల్మీకి విగ్రహం సర్కిల్లో శ్రీ వాల్మీకి జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. వాల్మీకి జయంతి సందర్భంగా వాల్మీకి మహర్షికి నివాళులర్పిస్తూ, భక్తులకు, ప్రజలకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వ్యక్తులు మాట్లాడుతూ వాల్మీకి మహర్షి అందరూ ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో నడవాలని సూచించారు.మన మనసు మారితే ఎవరైనా మహాను భావులుగా ఎదగగలరని తెలిపారు. ఆయన చూపిన సత్యం, ధర్మం, నీతి మార్గాల్లో నడుచుకుంటూ సమాజానికి సేవ చేయాలని సూచించారు.అనంతరం గ్రామ పురవీధుల గుండా వాల్మీకి ఉత్సవ విగ్రహంతో ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘం నాయకులు వాల్మీకి సోదరులు తదితరులు పాల్గొన్నారు.

మహర్షిగా మారిన సామాన్య వ్యక్తి వాల్మీకి

విశాలాంధ్ర-ఉరవకొండ: మహర్షిగా మారిన సామాన్య వ్యక్తి వాల్మీకి అని ఉరవకొండ ఎంపీపీ వెలుగొండ నరసింహులు అన్నారు. మంగళవారం వాల్మీకి జయంతిని పురస్కరించుకొని వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాల్మీకి మహర్షి జీవిత చరిత్రను అందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. సామాన్య వ్యక్తిగా జన్మించిన ఆయన సప్తరుషుల బోధనల ద్వారా మహర్షివాల్మీకిగా మారి, అద్భుత మైన రామాయణ గ్రంథాన్ని రాశారని కొనియాడారు. కార్యక్రమంలో వాల్మీకి సంఘం నాయకులు వెలుగొండ నాగప్ప,పెద్ద వెంకటేశులు, హావళికి ఓబులేసు, వైసిపి నాయకులు వడ్డే ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

జీఎస్టీపై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: జీఎస్టీ తగ్గింపుతో అన్నివర్గాల ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతోందని ఎంపీడీవో విజయభాస్కర్ , ఎంఈవో మల్లికార్జున అన్నారు. మంగళవారంబొమ్మనహాల్ జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు జీఎస్టీపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వస్తు సేవల పన్నును పాత స్లాబులు, కొత్త స్లాబులతో. పోల్చి వివరించారు. అనంతరం విద్యార్థులకు జీఎస్టీ పై వ్యాసరచన, పెయింటింగ్ పోటీలు నిర్వహించారు. అధికారులు పర్యవేక్షించారు.ప్రధానోపాధ్యాయుడు సుధాకర్, సీఆర్పీ ఇస్మాయిల్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

రైతులకు సలహాలు సూచనలు ఇచ్చిన శాస్త్రవేత్తలు

విశాలాంధ్ర-ఉరవకొండ: రాకెట్ల గ్రామంలో మంగళవారం నిర్వహించిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం వ్యవసాయ శాస్త్రవేత్తలు, చన్రాయుడు, మల్లికార్జున, యుగంధర్, బాలాజీ నాయక్, రైతు శిక్షణా కేంద్రం ఏడిఏ పద్మ లతా ,ఉరవకొండ ఏడిఏ సత్యనారాయణ పాల్గొని రైతులకు పలు సలహాలు సూచనలు ఇచ్చారు. రైతులు సాగుచేసిన పంటలు, చీడపీడ లు నివారణ, వానపాముల పెంపకం, విత్తన శుద్ధి, ఈ క్రాప్ నమోదు పంటల భీమా తదితర అనేక అంశాలపై రైతులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రామకృష్ణుడు వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

శివపార్వతుల చిత్రపటాలు ఊరేగింపు

విశాలాంధ్ర- నల్లమాడ : మండల పరిధిలోని రాగానిపల్లి గ్రామంలో మంగళవారం ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా శివపార్వతుల చిత్రపటాన్ని పురవీధుల గుండా ఊరేగించారు. ఈ.సందర్భంగా భక్తులు భక్తి శ్రద్ధలతో పశుపు,కుంకుమ కాయ కర్పూరాలతో పూజలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదానం కార్యక్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.